మటన్ ధమ్ బిర్యానీ మా ప్రత్యేకత
Cell:9966002727
భాషా భాయ్ మినీ ఫ్యామిలీ రెస్టారెంట్
వెజ్ & నాన్ వెజ్
Quality & Taste Guaranteed
- బిర్యానీస్
- పులావ్స్
- కర్రీస్
- చైనీస్
- ఇండియన్
- తందూరి
Shop No: 7 Police Ground Complex
Lakshmi Talkies Centre Machilipatnam

APTEL/2015/65279

V న్యూస్
మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

SRI VENKATA VIJAYA
AUTO CAR SPLASH
WE WASH GENTLY, WE ALIGN QUICKLY
మార్కెట్ యార్డ్ గేటు ఎదురుగా, మాచవరం, మచిలీపట్నం.
We Do 3D Wheel Alignment, High Speed Car Foam Wash
పండుగలు మరియు ఆదివారములు పని చేయబడును
Prop : AVVN. Krishna Bandaru
Cell : 9032128666
6305677935

సంపుటి :9 సంచిక : 233 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 28-01-2023 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-

శ్రీ కామాక్షి రత్నాంబరేశ్వర స్వామి వారి దేవస్థానము
దేవి సెంటర్(మార్కెట్ సెంటర్), చిలకలపూడి, మచిలీపట్నం-2
ది.3-2-2023 నుండి ది.05-2-2023 వరకు
ధ్వజస్థంభము, పాలరాతి శ్రీ సాయిబాబా గారి విగ్రహం,
9 జంట నాగేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు జరుగును
5వేలకు పైగా ఇచ్చే దాతలపేర్లు శిలాఫలకంపై చెక్కి దేవస్థానంలో ఏర్పాటు చేయబడును
మరిన్ని వివరములకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్లు :
సారేపల్లి వీరబ్రహ్మం(చిరంజీవి) Cell: 9052036575
కడకుదిటి తుకారం Cell:9291238885
మానేపల్లి దుర్గారావు Cell:9248095360

సరికొత్త రుచులతో..
రామానాయుడుపేటలో కుల్ఫీహౌస్
9908844425
KULFI HOUSE
PREMIUM KULFI
ONLINE delivery
we Undertake
Party Orders
Marraige Orders
రామానాయుడుపేట, పేర్నినాని ఇంటి దగ్గర, మచిలీపట్నం

శ్రీశ్రీశ్రీ దొంతులమ్మ అమ్మవారి
91వ వార్షిక మహోత్సవములు
24-1-2023 నుండి 4-1-2023 వరకు
ది.5-2-2023 ఆదివారం అమ్మవారి రథోత్సవ ఊరేగింపు
ది.12-2-2023 ఆదివారం "మహా అన్న సమారాధన" జరుగును.
"ఓం శ్రీ దొంతులమ్మ దేవతా నమో నమః" అను మహామంత్రాన్ని సర్వదా జపించండి,
అమ్మవారి అనంతమైన ఆశీర్వచనములు స్వీకరించండి.
సదా అమ్మవారి సేవలో...
సిరి విఘ్నేశ్వర ట్రేడర్స్ స్టీల్ & సిమెంట్
జిల్లా పరిషత్ సెంటర్, మచిలీపట్నం.
Cell: 9393912462, Ph: 08672-251483

యువగళంతో వైసీపీ నాయకుల్లో వణుకు: నారా లోకేశ్

కుప్పం : యువగళం పేరు ప్రకటించగానే వైకాపా నాయకులకు వణుకు పుట్టిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. 4వేల కిలోమీటర్లు చేపట్టనున్న యువగళం పాదయాత్రను ఇవాళ ఉదయం కుప్పం నుంచి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. "యువగళం పాదయాత్ర ప్రకటించగానే 10మంది మంత్రులు నాపై మాటల దాడికి దిగారు. ఏ అర్హతతో పాదయాత్ర చేస్తున్నావని ప్రశ్నించారు. గతంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా అభివృద్ధి చేశాను. ఐటీ మంత్రిగా.. వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాను. ఆ అర్హతతోనే పాదయాత్ర చేస్తున్నా. నన్ను విమర్శించే మంత్రులను ప్రశ్నిస్తున్నా.. ఈ మూడేళ్లలో మీరు ఈ రాష్ట్రానికి ఏం చేశారు. . వీధుల్లో డ్యాన్సులు వేస్తే, క్యాసినో ఆడిస్తేనో పరిశ్రమలురావు"

"పొట్టి శ్రీరాములు త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. దేశంలోనే తెలుగు జాతి గర్వ పడేవిధంగా ఎన్టీఆర్‌కృషి చేశారు. ఆంధ్రుల సత్తా ఏంటో చంద్రబాబు చేసి చూపించారు. కానీ, ఒక్క ఛాన్స్ ఇస్తే జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ మూడేళ్లలో వైకాపా చేసిందేమిటి? జగన్‌రెడ్డి అంటే జాదూరెడ్డి గుర్తొస్తున్నాడు. మైసూర్ బోండాలో మైసూర్ ఉండదు.. జాదూరెడ్డి జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలు ఉండవు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఇస్తామన్నారు.. ఏమయ్యాయి ఉద్యోగాలన్నీ? ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు ఏమైంది? మెగా డీఎస్సీ ఏమైందని జాదూరెడ్డిని ప్రశ్నిస్తున్నా. దిల్లీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన జాదూరెడ్డి.. దిల్లీలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. దానికి కారణం నీపైన ఉన్న కేసులే. యువత, రైతులు.. ఇలా అన్ని వర్గాలు ఈ ప్రభుత్వం బాధితులే. ఈ మూడేళ్లలో రాష్ట్రాన్ని 67ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. 3 రాజధానుల్లో ఎక్కడైనా ఒక్క ఇటుకైనా వేశారా జాదూరెడ్డి? పారిశ్రామిక వేత్తలు పక్క రాష్ట్రాలకు పారిపోయే పరిస్థితి. జే ట్యాక్స్ కట్టలేదని పక్క రాష్ట్రానికి పంపించేశారు. మహిళలపై దాడులు జరిగితే గన్ కంటే ముందు జగన్ వస్తాడని ప్రగల్భాలు పలికారు. కానీ, అది బుల్లెట్లు లేని గన్ అని ప్రజలకు అర్థమైంది" అని లోకేశ్ విమర్శించారు.

భయం నా బయోడేటాలోనే లేదు: లోకేశ్

"యువతకు హామీ ఇస్తున్నా.. త్వరలోనే యువతకు ప్రత్యేకంగా మేనిఫెస్టో తీసుకు రాబోతున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని? ప్రైవేటు రంగం నుంచి ఎన్ని? స్వయం ఉపాధి ద్వారా ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామో స్పష్టంగా అందులో ప్రకటిస్తాం. ఏటా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తాం. కౌలు రైతులకు ప్రత్యేక కార్యాచరణ తీసుకొచ్చి ఆదుకుంటాం. ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తే.. నాకు చీరలు, గాజులు పంపుతామని ఓ మహిళా మంత్రి అన్నారు. పంపించండి చీర, గాజులు.. మా అక్కలు, చెల్లెల్లకు ఇస్తా. చీర కట్టుకుని గాజులు వేసుకునే వాళ్లు చేతగానివాళ్లా? అని అడుగుతున్నా. మీ జగన్ మాదిరిగా తల్లీ, చెల్లిని బయటకు గెంటలేదు. మంత్రి పదవిలో ఉన్న వాళ్లు ఎలా మాట్లాడాలో నేర్చుకోవాలి. ఏ1 తెచ్చిన జీవో1తో అడ్డుకోవాలని చూస్తారా? పవన్ కల్యాణ్ పోరాటాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారు. పవన్ వారాహి వాహనానికి ఆంక్షలు పెడుతున్నారు. యువగళం ఆగదు, వారాహి ఆగదు. భయం నా బయోడేటాలోనే లేదు. అడ్డొస్తే తొక్కుకుని వెళ్లి పోతాం. మంచి కోసం పోరాడే ధైర్యం ఉంది. సైకో పాలనలో అప్పులు.. ఆత్మహత్యలు. సైకిల్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి. 400 రోజుల పాదయాత్రలో ఇది తొలిరోజు. నిరుద్యోగ యువతకు పిలుపినిస్తున్నా.. కలిసికట్టుగా ఉద్యమించి జాదూరెడ్డిని ఇంటికి పంపిద్దాం" అని లోకేశ్ అన్నారు.

నారా లోకేశ్ పాదయాత్ర ప్రారంభం ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి తెదేపా శ్రేణులు తరలివచ్చాయి. ఇప్పటికే ముఖ్యనేతలు, కార్యకర్తలు కుప్పం చేరుకున్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ప్రముఖ సినీనటుడు బాలకృష్ణతో పాటు పలువురు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సినీనటుడు తారకరత్న తదితరులు పాదయాత్రలో యువనేత వెంట నడుస్తున్నారు.

400 మంది వాలంటీర్లు.. 200 మంది వ్యక్తిగత భద్రతా సిబ్బంది

మరోవైపు మధ్యాహ్నం 3 గంటలకు కుప్పం పరిధిలోని కమతమూరు రోడ్డులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సుమారు 50వేల మంది తరలివస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. వేదికపై 300 మంది కూర్చొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కుప్పం నాయకులు కలిపి మొత్తం 300 మంది వేదికపై ఉండనున్నారు. బహిరంగసభ వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు తెదేపా నాయకులే 400 మంది వాలంటీర్లను ఏర్పాటు చేశారు. వీరికితోడు అదనంగా మరో 200 మంది వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఉండనున్నారు. బహిరంగసభకు హాజరయ్యేవారికోసం భోజనాలను సిద్ధం చేశారు.

లోకేశ్ పాదయాత్ర జరగనున్న 400 రోజులూ ఆయన వెంట 400 మంది వాలంటీర్లు ఉండనున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన క్రియాశీలక కార్యకర్తలను గుర్తించిన తెలుగుదేశం అధినాయకత్వం.. వారిని వాలంటీర్లుగా నియమించింది. వీరి కోసం లోకేశ్ బస చేసే ప్రాంతంలో ప్రత్యేకంగా జర్మన్ షెడ్లు వేసి మంచాలను అందుబాటులో ఉంచారు. అక్కడే భోజన ఏర్పాట్లూ చేశారు. వీరికి ఎలాంటి లోటూ రాకుండా చూసుకునే బాధ్యతను చిత్తూరు జిల్లాలోని తెలుగు యువత నాయకులు, కార్యకర్తలకు అప్పగించారు. పాదయాత్ర జరిగే 400 రోజులూ కాన్వాయ్‌లోనే లోకేశ్ విశ్రాంతి తీసుకోనున్నారు. ఆ పక్కనే వాలంటీర్లు బస చేస్తారు. ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడినా, దాడులకు దిగినా ఆయనను రక్షించడానికి అవకాశం ఉంటుందని పార్టీవర్గాలు చెబుతున్నాయి.

మార్చి 1 నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ : సీఎం జగన్

అమరావతి : వైద్య ఆరోగ్య శాఖపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇవాళ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో మంత్రి విడదల రజిని, ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీం జగన్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీలో మార్చి 1 నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే.. అదే రోజు నుంచి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆస్పత్రుల సందర్శన ప్రారంభించాలన్నారు. మార్చి 1వ తేదీ నుంచే.. గోరుముద్దలో భాగంగా వారానికి మూడుసార్లు పిల్లలకు రాగిమాల్ట్ పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

అప్పటికే ఉన్న, కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాసుపత్రుల్లో క్యాన్సర్ నివారణా పరికరాలు, చికిత్సలతోపాటు, కాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు.

విద్యార్థులతో ప్రధాని మోదీ 'పరీక్షాపే చర్చ'



దిల్లీ : ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఇందుకు దిల్లీలోని తాల్కటోరా ఇండోర్ స్టేడియం వేదికైంది. ఈ సందర్భంగా విద్యార్థులతో సమయపాలన గురించి మాట్లాడారు. రోజూ ఇంట్లో అమ్మను చూస్తే.. సమయపాలన ఎలా నిర్వహించుకోవాలో మనకు తెలుస్తుందన్నారు. ఇక ఈ కార్యక్రమంపై ఇంతకుముందు ప్రధాని ట్విటర్‌లో స్పందించారు. ఈ రోజు ఇలా చిన్నారుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని వెల్లడించారు.

అమ్మను చూడండి..

'సమాజం నుంచి వచ్చే ఒత్తిడిని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు పిల్లలపై భారీ అంచనాలు పెట్టుకుంటే అది పెద్ద సమస్య. మేం రాజకీయాల్లో ఉన్నాం. విజయం కోసం మాపై కూడా భారీస్థాయిలో ఒత్తిడి ఉంటుంది. ఒక క్రికెటర్ మైదానంలోకి వెళ్లిన తర్వాత గ్యాలరీలో ఉన్న ప్రేక్షకులపై కాకుండా బంతిపైనే దృష్టిపెడతాడు. మనం మన సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలి. ఎప్పుడూ లక్ష్యం సాధించే దిశగానే దృష్టిపెట్టాలి. ఇక్కడ మీకు మన అమ్మల గురించి చెప్తాను. మీరు ఎప్పుడైనా మీ అమ్మ సమయపాలనను గమనించారా..? రోజూ తాను ఇంట్లో చేసేపనిని భారంగా భావించదు. మీ అమ్మను గమనిస్తే.. సమయాన్ని ఎలా సమర్థవంతంగా వాడుకోవాలో మీకు అర్థమవుతుంది'అని ఇంటి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు మోదీ.

జీవితంలో షార్ట్‌కట్స్ వెతుక్కోకూడదు..

'కొందరు విద్యార్థులు తమ సృజనను పరీక్షల్లో చీటింగ్ చేయడం కోసం వాడుతుంటారు. అదే సమయాన్ని, సృజనను మంచి మార్గంలో పెట్టే దిశగా వాడితే.. వారు తప్పక గొప్ప విజయాలు సాధిస్తారు. మనం జీవితంలో ఎన్నడూ షార్ట్‌కట్స్ వెతుక్కోకూడదు. కొంతమంది విద్యార్థులు పరీక్షల సమయంలో ఎంతో శ్రమిస్తారు. ఆ శ్రమ ఎప్పటికీ వృథా కాదని నేను హామీ ఇస్తున్నాను'అని ప్రధాని వారితో అన్నారు.

ప్రధానిజీ.. హార్డ్ వర్క్ లేక స్మార్ట్ వర్క్..?

'స్మార్ట్ వర్క్ లేక హార్డ్ వర్క్'ఏదీ ముఖ్యమైంది సర్ అంటూ ప్రధానిని ఓ విద్యార్థి ప్రశ్నించారు. 'కొంతమంది చాలా అరుదుగా తెలివితో పనిచేస్తారు. మరికొందరు తెలివిగా కష్టపడతారు'అని ఆయన చమత్కరించారు. ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, దానికి తగ్గట్టే పనిచేసి, అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. మీరు విపక్షాల నుంచి వస్తోన్న ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటున్నారని మరో విద్యార్థి ప్రశ్నించగా.. దానిపై సమాధానమిచ్చేందుకు ఇది సరైన వేదిక కాదన్నారు. అయితే విమర్శ అనేది ఆవశ్యకమన్నారు.

ఆయా రాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని తొలిసారి ప్రధాని మోదీ 2018 ఫిబ్రవరి 16న నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ద్వారా మోదీ విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టి, పలు అంశాలపై వారి సందేహాలను నివృత్తి చేస్తుంటారు.

అభినందనలు
గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం
సివిల్ అసిస్టెంట్ సర్జన్
శ్రీమతి డా॥ కె.జ్ఞాన రత్న గారు
M.B.B.S.,D.G.O
జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా గారి
చేతుల మీదుగా ఉత్తమ సేవలు
అందించినందుకు ప్రశంసా పత్రాన్ని
అందుకున్న సందర్భంగా
వారికి ఇవే మా అభినందనలు.
రానున్న కాలంలో మరిన్ని అవార్డులు
సాధించాలని
కోరుకుంటూ...
కొడాలి పూర్ణ నాగేశ్వరరావు, జిడిఎ, మంద వెంకటేశ్వరరావు,జిడిఎ
సిహెచ్‌సి గూడూరు, కృష్ణాజిల్లా.

పరిగణించదగ్గ 'పశ్చాత్తాపం'

గతానికీ, వర్తమానానికీ జరిగే అనంతమైన సంభాషణే చరిత్ర అంటాడు చరిత్రకారుడు ఇ.హెచ్ కార్. చరిత్రలో జరిగిన తప్పిదాలను మార్చలేం. ఆనాటి ఘటనలకు కొత్త రంగు పులమలేం. కానీ తప్పిదాలకు కారకులైన వ్యక్తులైనా, దేశాలైనా, సంస్థలైనా పశ్చాత్తాపపడి క్షమాపణ కోరటం నాగరిక లక్షణం. అమెరికాకు చెందిన జన్యు శాస్త్రవేత్తల బృందం రెండురోజుల క్రితం ఈ పనే చేసింది. తమ వల్లా, తమ మౌనం వల్లా చరిత్రలో జరిగిపోయిన ఘోర తప్పిదాలకు పశ్చాత్తాపపడింది. క్షమాపణ చెప్పింది. అమెరికన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనెటిక్స్(ఏఎస్‌హెచ్‌జీ) జన్యు శాస్త్రవేత్తలకు సంబంధించి ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థ. 8,000 మంది సభ్యులుండే ఈ సంస్థ విడుదల చేసిన 27 పేజీల నివేదిక చూస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. సంస్థ నియమించిన నిపుణుల కమిటీ ఈ నివేదికను రూపొందించింది. పాత రికార్డులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వివిధ సందర్భాల్లో సభ్యులు చేసిన ప్రకటనలనూ, కళ్ల ముందు ఘోరాలు జరుగుతున్నా తమ శాస్త్రవేత్తలు ఉదాసీనంగా ఉండిపోయిన వైనాన్నీ ఈ నివేదిక బయటపెట్టింది.

జంతువుల్లోనూ, ధాన్యాల్లోనూ మేలు జాతి రకాలున్నట్టే మనుషుల్లో కూడా వేర్వేరు తరగతుల వారుంటారని, జన్యుపరమైన ఎంపికల ద్వారా 'అధమ' రకం వారిని 'నిరోధిస్తే' 'శ్రేష్ఠ మానవజాతి' రూపొందుతుందని కొందరు ప్రబుద్ధులు 19వ శతాబ్దంలో ప్రతిపాదించారు. ప్రకృతిలో జరిగే పరిణామక్రమానికి 'సహజ ఎంపిక' అనే పద్ధతి ఉంటుందని, అన్ని రకాల పరిస్థితులనూ తట్టుకుని నిలబడగలిగే శక్తిమంతమైన జీవులు మాత్రమే మనుగడలో ఉంటాయని డార్విన్ చేసిన ప్రతిపాదన అలాంటివారికి ఆయుధమైంది. దీన్నుంచే శ్రేష్ఠ మానవాభివృద్ధి శాస్త్రం(యుజెనిక్స్) పుట్టుకొచ్చింది. బ్రిటన్‌లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరున్న ఫ్రాన్సిస్ గాల్టన్ 1883లో ఈ యుజెనిక్స్‌కు ఊపిరిపోశాడు. యూరోపియన్లలో ఆనాడు ప్రబలంగా ఉన్న ఆధిపత్య భావజాలంలో నుంచి, సాంస్కృతిక భయాందోళనల నుంచి ఈ సిద్ధాంతం పుట్టి ఆ రెండింటినీ మరిన్ని రెట్లు పెంచింది. వేరే జాతుల సంపర్కం తమ జాతి ఉన్నతిని దెబ్బతీస్తుందని శ్వేతజాతీయులు వణికిపోయారు. జన్యు శాస్త్రంలో వెల్లడవుతున్న అంశాల్లో తమకు అనుకూలమైనవి మాత్రమే వెల్లడిస్తూ, ప్రతికూల అంశాలను బయటకు రానీయకపోవడం ద్వారా శాస్త్రవేత్తలు సైతం దీనికి దోహదపడ్డారు.

అమెరికాలో నల్లజాతీయులను అధములుగా చిత్రించి, వారిని బానిసలుగా వినియోగించుకోవటానికీ, వారిపై దుర్మార్గాలను కొనసాగించటానికీ యుజెనిక్స్ దోహదపడింది. నాజీ జర్మనీలో దీన్ని అడ్డం పెట్టుకుని యూదులపై సాగించిన దౌష్ట్యం అంతా ఇంతా కాదు. అక్కడ వేలాదిమందికి సంతాన నిరోధ శస్త్రచికిత్సలు చేయించటం, లక్షలమంది ప్రాణాలు బలిగొనడం ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. నిజానికి అంతకు చాలా ముందు నుంచే అమెరికాలోనూ ఈ మాదిరి ఉన్మాదమే ఉంది. వివిధ రాష్ట్రాల్లో వేలాదిమంది శ్వేతేతర జాతివారికి, మానసిక రోగులకూ, నేరస్థులకూ 'చట్టబద్ధం'గా బలవంతపు శస్త్రచికిత్సలు చేశారు. 1926లో ఆవిర్భవించిన ఏఎస్‌హెచ్‌జీ దీన్నంతటినీ సరిదిద్ది జన్యుశాస్త్రానికి విశ్వసనీయత కలిగించాల్సివుండగా అది గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయింది. కొన్నిసార్లు కళ్లముందు జరిగే దుర్మార్గాలను ప్రోత్సహించేలా మాట్లాడింది. జన్యు శాస్త్రంతో సంబంధంలేని సైకాలజిస్టు ఆర్థర్ జెన్సన్, భౌతిక శాస్త్రవేత్త విలియం షాక్‌లీ వంటివారు నల్లజాతీయులు తమ జన్యువుల వల్ల మేధాపరంగా అధములని చెప్పినా సంస్థ నోరెత్తలేదు. పరిశోధనల పేరుతో అనైతిక నిర్ధారణలు చేస్తున్నా మౌనంగా ఉండిపోయింది. తమ నిర్వాకం, నిర్వ్యాపకత్వం పెను తప్పిదమని ఏఎస్‌హెచ్‌జీ ఇప్పుడు అంగీకరించటం విశేషం. అంతేకాదు...శ్రేష్ఠ జాతి సిద్ధాంతం చాటున సంతాన నిరోధ శస్త్ర చికిత్సలు దండిగా ప్రోత్సహించిన విలియం అలన్ పేరిట ఉన్న అత్యున్నత పురస్కారం పేరును మార్చబోతున్నట్టు ప్రకటించింది. జన్యు శాస్త్రంలో విశేష కృషి చేసినవారికి ఏటా ఈ పురస్కారం ఇస్తున్నారు.

రెండు దశాబ్దాలనాడు మానవ జన్యు ప్రాజెక్టు ప్రపంచ జనాభాలో 99.9 శాతం మంది ఒకే రకమైన జన్యు పదార్థం కలిగివున్నారని తేల్చిచెప్పింది. అయినప్పటికీ జాతిపరమైన ఆధిపత్య భావజాలం ప్రపంచంలో ఇప్పటికీ ప్రబలంగానే ఉంది. మన దేశంలో కుల మతాల్లో అది వ్యక్తమవుతుండగా అమెరికా, యూరప్‌లలో రంగు ప్రాధాన్యం పొందుతోంది. 'మా బ్రీడ్ వేరు...మా బ్లడ్ వేరు' అంటూ విర్రవిగేవారికీ, మా మతం అత్యున్నతమైనదని భుజాలు చరుచుకునేవారికీ మన దగ్గర కొదవలేదు. తమది అగ్రవర్ణమని, ఇతరులు అధములనుకునే అజ్ఞానులు ఈనాటికీ దండిగా తారసపడుతుంటారు. ఆ సంగతలా ఉంచి శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాల్సిన ఏఎస్‌హెచ్‌జీ వంటివి ఎందుకు విఫలమయ్యాయి? సంస్థాగత నిర్మాణాల్లో వైవిధ్యానికి చోటీయకపోవటమే ఈ దుర్గతికి కారణం. ఉదాహరణకు ఏఎస్‌హెచ్‌జీ డైరెక్టర్ల బోర్డులో మైనారిటీ జాతులవారు 2017 నాటికి కేవలం 5 శాతం మంది మాత్రమే. అనంతరకాలంలో ఆత్మవిమర్శ చేసుకున్నాక 2021నాటికి అది 40 శాతానికి పెరిగింది. ఆ తర్వాతే మైనారిటీ జాతుల శాస్త్రవేత్తలకు శిక్షణ కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించటం మొదలైంది. మన దేశంలో ఉన్నతాధికారగణంలో, మీడియాలో ఇప్పటికీ ఆధిపత్య కులాలకే ప్రాధాన్యం ఉంటున్నదని ఇటీవల ఒక సర్వేలో వెల్లడైంది. ఇలాంటివి సరిదిద్దనంతకాలం వికృత పోకడలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే ఏఎస్‌హెచ్‌జీ పశ్చాత్తాప ప్రకటన అన్ని దేశాల్లోనివారికీ కనువిప్పు కావాలి.

నరసింహ రాజు మృతి పట్ల బూరగడ్డ వేదవ్యాస్ సంతాపం

(వి న్యూస్ మచిలీపట్నం): ఆదర్శ రైతు గోరిపర్తి నరసింహ రాజు మృతి పట్ల టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వెదవ్యాస్ సంతాపం తెలిపారు. ఆ రోజుల్లో రాజకీయం ఆయన చుట్టూ తిరిగిందని అన్నారు. తమ కుటుంబానికి ఆయన కి ఎంతో సాన్నిహిత్యం ఉందని అన్నారు. ఆదర్శ రైతుగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రాజుగారి మృతి తీరని లోటు అని అన్నారు. మా బాబాయ్ చిన్నికి రాజుగారు క్లాస్మేట్ అని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు.

నవోదయాలో పింగళి విగ్రహావిష్కరణ

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): బాపులపాడు మండలం వేలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. హనుమాన్ జంక్షన్ మానవత సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో జెండా సుభాని విగ్రహాన్ని ఆవిష్కరించారు. పింగళి వెంకయ్య మనుమరాలు సుశీలమ్మ, మనుమలు వెంకయ్య దశరథ్, అన్వేష్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరావు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన యోధులను నేటి తరానికి తెలియచేసేందుకు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుభాని మాట్లాడుతూ జాతీయ జెండా ను రూపొందించిన పింగళి వెంకయ్య మనజిల్లా వాసి కావటం జిల్లాకి గర్వకారణమన్నారు. గతంలో తాను జాతీయ జెండాలను స్వంత ఖర్చుతో స్వయంగా తయారు చేసి ఉచితంగా పంపిణీ చేసిన సంగతిని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో విగ్రహ ఏరాటుకు విరాళం ఇచ్చిన చాపరాల సంపత్ కుమార్(క్వారీ వెంకట్రావ్), నవోదయ ప్రిన్సిపాల్ పి. సాయి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

అదానీ గ్రూపుపై ఆరోపణలు.. దర్యాప్తు చేయాల్సిందే : కాంగ్రెస్

ఢిల్లీ : అదానీ గ్రూపు అవకతవకలకు పాల్పడుతోం దంటూ అమెరికాకు చెందిన పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అటు స్టాక్ మార్కెట్లతో పాటు రాజకీయాల్లోనూ దుమారం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా , రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాతో దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండు చేసింది. దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, భద్రతలను నిర్ధారించే బాధ్యత ఈ రెండు సంస్థలకు ఉన్నందున వీటిపై సీరియస్ దర్యాప్తు అవసరమని పేర్కొంది.

'అదానీ సంస్థకు, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న సన్నిహిత బంధం గురించి పూర్తిగా అర్థం చేసుకోగలం. ప్రజల విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సెబీ, ఆర్బీఐ వంటి సంస్థలు అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణల వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీగా దర్యాప్తు చేపట్టాలని కోరుతున్నాం' అని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం అణచివేతకు ప్రయత్నించవచ్చేమో కానీ, ప్రపంచీకరణ యుగంలో తప్పుడు పద్ధతిలో వ్యాపారం చేసే వాటిపై హిండెన్‌బర్గ్ వంటి సంస్థలు ఇచ్చిన నివేదికను పక్కనపెట్టగలమా..? అని ప్రశ్నించారు.



మరోవైపు అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్‌పై న్యాయపరమైన చర్యలు చేపట్టడానికి గల అవకాశాలను చూస్తున్నట్లు అదానీ గ్రూప్ ఒక ప్రకటనలో వెల్లడించింది. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను ఖండించిన అదానీ గ్రూపు.. ఈ నివేదిక తమ గ్రూపుతోపాటు వాటాదార్లు, మదుపర్లపై ప్రతికూల ప్రభావం చూపిందని, భారత పౌరుల్లోనూ అనవసర భయాలను సృష్టించిందని పేర్కొంది. ఈ క్రమంలోనే అదానీ గ్రూపు షేర్లు భారీ స్థాయిలో పతనమయ్యాయి.

శ్రీవారి భక్తుల కోసం 'టీటీ దేవస్థానమ్స్' యాప్

తిరుమల : శ్రీవారి భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) మొబైల్ యాప్‌ను అప్‌డేట్ చేసింది. ఇది వరకు ఉన్న 'గోవింద' యాప్‌నే టీటీ దేవస్థానమ్స్ పేరుతో దీన్ని అందుబాటులోకి తెచ్చింది. జియో ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ యాప్‌ను అభివృద్ధి చేసినట్లు తితిదే ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ యాప్ ద్వారా ఎస్వీబీసీ భక్తి ఛానల్లో వచ్చే కార్యక్రమాల ప్రత్యక్షంగా వీక్షించవచ్చని తెలిపింది. దర్శనం, గదులు, ఆర్జిత సేవా టికెట్లను భక్తులు నేరుగా బుకింగ్ చేసుకునే సదుపాయం కల్పించనున్నట్లు పేర్కొంది. యాప్‌లో తిరుమల చరిత్ర, స్వామివారి కైంకర్యాల వివరాలను పొందుపరిచినట్లు వెల్లడించింది. ఇప్పటికే గోవింద యాప్‌ను తమ మొబైళ్లలో కలిగి ఉన్న వారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి 'టీటీ దేవస్థానమ్స్'ను అప్‌డేట్ చేసుకోవాలని తితిదే సూచించింది. కొత్త వారు నేరుగా 'టీటీ దేవస్థానమ్స్'ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపింది.

TTDevasthanams App

మరోవైపు ఆనంద నిలయం బంగారు తాపడం పనులకు కొద్దిగా సమయం పడుతుందని తితిదే పేర్కొంది. టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యాక పనులు మొదలు పెడతామని వివరించింది. రథసప్తమి సందర్భంగా వాహన సేవలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపింది. గ్యాలరీల్లో ఉండే భక్తులకు అన్న ప్రసాదాలు, నీరు, పాలు, ఉచితంగా అందిస్తామని పేర్కొంది.

నారా లోకేష్ యువగళం ని జయప్రదం చేయండి : బొల్లా వెంకన్న,వడ్డె సాంబశివరావు,వీరాబత్తిన సుధ

(వి న్యూస్ బంటిమిల్లి): నందమూరి తారక రామారావు ఆశయాలు కు అణుగుణంగా నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ప్రజల కోసం,రాష్ట్ర ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం 400 రోజులు,4000 వేల కిలోమీటర్ల పాదయాత్రను ఎన్టీఆర్ యువసేన బాధ్యత వహించి జయప్రదం చేయాలని అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకన్న, ఉపాధ్యక్షులు వడ్డెల్లి సాంబశివరావు,వీరాబత్తిన సుధ లు పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర జరిగే ప్రాంతాల్లో ఎన్టీఆర్ యువసేన అభిమానులు అండగా, వెన్నంటి ఉండి యువగళం పాదయాత్ర ను విజయవంతం చేసి,రాష్టంలో తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

యువత మంచి మార్గంలో నడుస్తూ మార్గదర్శకంగా ఉండాలి

NEHRU YUVA KENDRA - GUNTUR
...NING IN YO... ...DERSHIP AND COMMUNITY
...MENT (TYLCD)

(వి న్యూస్ సత్తెనపల్లి): యువత మంచి మార్గంలో ముందుకు నడుస్తూ మార్గదర్శకంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కాకూడదని సబ్ ఇన్స్పెక్టర్ ఆలా రఘుపతి రావు అన్నారు. సత్తనపల్లిలోని వేద ఆడిటోరియంలో నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో శుక్రవారం యూత్ లీడర్షిప్ – కమ్యూనిటీ డెవలప్మెంట్ పై యువతకు మూడు రోజుల శిక్షణ తరగతులను ఎస్పై ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘుపతిరావు మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు ఆకర్షితులై నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంపొందించటం, భావం వ్యక్తీకరణ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలు, డిజిటల్ లిటరసీ, స్వచ్ఛంద సేవ ద్వారా కమ్యూనిటీ డెవలప్మెంట్ చేయడం వంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించారు. ఇలాంటి అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల అడ్మినిట్రేటివ్ ఆఫీసర్ చింతాడ సూర్యప్రకాష్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర ద్వారా జరిగే ఈ శిక్షణా కార్యక్రమములో భాగమైనందుకు ఆనందముగా ఉందన్నారు. జన చైతన్య సమితి ఫౌండర్ ప్రెసిడెంట్ దాసరి విజయ్ బెన్నీబాబు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమము ఈ రోజునుంచి 3 రోజులు పాటు జరగనుంది అని, శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెటీరియల్, నెహ్రూ యువ కేంద్ర ద్వారా సర్టిఫికెట్స్ అందజేయడము జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగింటి విజయశాంతి,ఎస్ కె మస్తాన్ వలి, జన చైతన్య సమితి కో ఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ,పట్టణ ప్రాంతాలనుంచి యువత పాల్గొన్నారు.

సింధు జలాల ఒప్పందాన్ని మార్చుకుందాం.. పాక్‌కు భారత్ నోటీసు

ఢిల్లీ : సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య గత కొన్నాళ్లుగా విభేదాలు కొనసాగు తున్నాయి. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందాన్ని సవరించుకుందామంటూ దాయాది పాక్‌కు భారత్ నోటీసు ఇచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. సింధు జలాల ఒప్పంద కమిషనర్ల ద్వారా జనవరి 25న ఈ నోటీసు పంపినట్లు పేర్కొన్నాయి. ఈ ఒప్పందం అమలుపై పాక్ మొండి వైఖరి కారణంగానే ఈ నోటీసు పంపించాల్సి వచ్చిందని భారత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

"సింధు నదీ జలాల ఒప్పందాన్ని స్ఫూర్తితో అమలు చేసే విషయంలో భారత్ ఎల్లప్పుడూ కృతనిశ్చయంతో, బాధ్యతతో ఉంది. కానీ, పాక్ చర్యలు.. ఒప్పందం నిబంధనలు, అమలుకు ఆటంకం కలిగిస్తున్నాయి. ఫలితంగా ఒప్పందాన్ని సవరించుకునేందుకు భారత్ ఇప్పుడు బలవంతంగా నోటీసు జారీ చేయాల్సి వచ్చింది" అని సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ నోటీసుతో 90 రోజుల్లోగా భారత్, పాక్ మధ్య చర్చలు నిర్వహించాల్సి ఉంటుంది. గత 62 ఏళ్ల కాలంలో నేర్చుకున్న పాఠాలతో ఈ ఒప్పందాన్ని అప్‌డేట్ చేసుకునేందుకు వీలు లభించినట్లవుతుంది. కిషన్‌గంగా, రాటిల్ జల విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో నెలకొన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు గత ఐదేళ్లుగా పాక్ చర్చలకు నిరాకరిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే భారత్ ఈ నోటీసును పంపాల్సి వచ్చిందని సదరు వర్గాలు పేర్కొన్నాయి.

కిషన్ గంగా, రాటిల్ ప్రాజెక్టులపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన పాకిస్థాన్.. వాటిని పరిశీలించేందుకు తటస్థ నిపుణులు కావాలని 2015లో అభ్యర్థన చేసింది. అయితే ఆ తర్వాత ఏడాదే ఆ అభ్యర్థనను వెనక్కి తీసుకున్న దాయాది.. మధ్యవర్తిత్వ న్యాయస్థానం తమ అభ్యంతరాలను పరిష్కరించాలని ప్రతిపాదించింది. అయితే పాక్ చర్యను తీవ్రంగా వ్యతిరేకించిన భారత్.. ఈ వ్యవహారాన్ని తటస్థ నిపుణులకు అప్పగించాలని ప్రపంచ బ్యాంక్‌కు అభ్యర్థన చేసింది. ఈ పరిణామాలపై 2016లో ప్రపంచ బ్యాంక్ స్పందిస్తూ.. ఇరు దేశాల అభ్యర్థనలను నిలిపివేసింది. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని అన్వేషించాలని భారత్, పాక్‌కు సూచించింది. అయితే, పాక్ ఒత్తిడి మేరకు.. ఇటీవల ప్రపంచ బ్యాంక్ తటస్థ నిపుణుడి అభ్యర్థన, మధ్యవర్తిత్వ కోర్టు ప్రక్రియ రెండింటిని ప్రారంభించింది. దీంతో భారత్ స్పందించింది. ఒకే అంశంపై రెండు సమాంతర చర్యలు చేపట్టడం సింధు జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అని ఆరోపించింది. ఇలాంటి ఉల్లంఘనల కారణంగానే ఒప్పందం సవరణకు నోటీసు జారీ చేయాల్సి వచ్చిందని భారత ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

అసలేంటీ ఒప్పందం..

సింధు నదీ జలాల వివాదానికి పరిష్కరించుకునేందుకు భారత్, పాక్ మధ్య 1960 సెప్టెంబరు 19న ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం ప్రపంచ బ్యాంకు సహకారంతో ఇరు దేశాల మధ్య నదీ జలాల పంపకాలు జరిగాయి. సింధు జల ఒప్పందంలో భాగంగా సింధు, జీలం, చీనాబ్ నదులు పాక్‌కు దక్కగా, రావి, బియాస్, సట్లెజ్ నదులు భారత్‌కు దక్కాయి. రెండు దేశాల మధ్య సహకారం కొనసాగేందుకు 'సింధు శాశ్వత కమిషన్' ఏర్పాటు చేశారు. దీనికి రెండు దేశాల నుంచి కమిషనర్లు బాధ్యులుగా ఉన్నారు.

మారుమూల గ్రామ ప్రజలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలి

- మచిలీపట్నం ఎంపీ బాలశౌరి

(వి న్యూస్ మచిలీపట్నం): మారుమూల గ్రామ ప్రజలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు మరింత సమర్ధవంతంగా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం ఎంపీ, దిశ కమిటీ ఛైర్మన్ వల్లభనేని బాలశౌరి అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో దిశ (జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ) కమిటీ సమావేశం మచిలీపట్నం ఎంపీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జరిగింది. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాల దిశా కమిటి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి కేంద్రం నుంచి జిల్లాకు మంజూరయ్యే పథకాలు, నిధులుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి కృషి యోజన పథకం, గ్రామీణ స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి సడక్ యోజన, జాతీయ ఆరోగ్యమిషన్తో పాటు 41 పథకాల అమలు తీరుపై చైర్మన్ సమీక్షించారు.

ఈ సందర్భంగా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు సక్రమంగా అమలు జరిగేలా దిశా కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలాగే అధికారులు పథకాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరులో ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు నేరుగా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కేంద్ర స్థాయి పథకాలు, అనేకం ఉన్నాయని, జిల్లావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని పథకాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని, మిగతా పథకాలు కూడా అదేస్థాయిలో అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూత అందిస్తూ స్వయం సహాయక సంఘాలకు, వ్యాపార అభివృద్ధికి వివిధ రకాలుగా రుణ సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. వ్యాపార అభివృద్ధిపై దృష్టి సారించి రుణ సౌకర్యం పొందడం ద్వారా వివిధ రకాలైన యూనిట్లను నెలకొల్పి ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించు కోవాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి పథకంను 2005, ఆగస్టు 25న చట్టంగా రూపొందించి అమలు చేస్తున్నదని గ్రామాల్లో రహదారుల అభివృద్ధి, కాలువలు, చెరువులు, బావులు, సంప్రదాయక నీటి వనరుల పునరుద్ధరణ, కరువు నివారణ చర్యలు, అడవుల పెంపకం, వరదల నియంత్రణ, రక్షణ పనులు చేపట్టడడంతో పాటు అదేవిధంగా ఎస్సీ, ఎస్టీల భూముల్లో వ్యవయాభివృద్ధికి అనువైన పనులు చేపట్టి సాగులోకి తీసుకురావడం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీలలో 100 శాతం ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, పంచాయతీ కార్యదర్శి సూచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పనులు జరగాలని మచిలీపట్నం ఎంపి తెలిపారు. ఇతర జిల్లాలతో పోటీ పడి జాబ్ కార్డ్ కూలీలకు పనులు కల్పించాలని ఆయన అధికారులను కోరారు. మండలస్థాయి అధికారులు కేవలం రిపోర్టులకే పరిమితం కాకుండా గ్రామ పంచాయితీలలో పర్యటించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. కృష్ణా జిల్లాలో కిసాన్ క్రెడిట్ కార్డులు 51,000 లక్ష్యం కాగా కేవలం 8,870 మందికి మాత్రమే రుణాలు ఇచ్చారని, అలాగే చిన్న మొత్తాల్లో వ్యాపారాలు చేసుకునే లబ్ధిదారులకు కనీసం 50 వేల రూపాయలు ముద్రా లోన్లు సైతం బ్యాంకులు ఇవ్వడం లేదని స్వల్ప మొత్తం లోని రుణాలు ఇవ్వడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారని ఎంపీ బాలశౌరి ప్రశ్నించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని కోటా నియోజకవర్గంలో లక్షలాదిమందికి రుణాలు అక్కడ బ్యాంకులు ఇచ్చాయని, మన ప్రాంతంలో కనీసం 10 శాతం సైతం రుణాలు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. రానున్న నాలుగు నెలలు కనీసం 10 వేల మందికి రుణాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి బ్యాంకర్లకు సూచించారు. మచిలీపట్నం గుడివాడ మున్సిపల్ పరిధిలో ఈ- టాయిలెట్స్, వాక్యూమ్ సహాయంతో చెత్తను సంగ్రహించే యంత్రాల ఏర్పాటుకు అంచనాలు ఏ మేరకు అవకాశాలు ఉన్నాయో తెలియజేయాలని మచిలీపట్నం గుడివాడ మున్సిపల్ కమిషనర్లకు ఎంపీ దిశా నిర్దేశం చేశారు. అమృత స్కీం ఫేస్ వన్ ప్రగతిపై ఎంపీ ఆరా తీశారు అదేవిధంగా డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణం పట్ల ఎందుకు అలసత్వం చూపుతున్నారని, రెండు ఎకరాల స్థలం కేటాయించినా, గత ఆరు నెలలుగా వీసమెత్తు కార్యాచరణ ఎందుకు జరగలేదని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ జి. చంద్రయ్యను ఎంపీ ప్రశ్నించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సీ టీ స్కాన్ పరికరం తరచూ మరమ్మత్తులకు గురవుతుందని, పేదల కోసం ప్రభుత్వం అందించిన సిటీ స్కాన్ మిషన్ సక్రమంగా పనిచేసేలాగా పర్యవేక్షించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ గీతా భాయికు ఎంపీ సూచన చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక, ముడా చైర్మన్ బొర్రా దుర్గా నాగ భవాని విఠల్, నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ఏలూరు జిల్లా సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, యూనియన్ బ్యాంక్ జిఎం ఎస్. నవనీత్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కే రంగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతు ఇక లేరు

(వి న్యూస్ మచిలీపట్నం): పద్మశ్రీ గొరిపర్తి నరసింహ రాజు మృతి. ఆదర్శ రైతు పద్మశ్రీ గొరిపర్తి నరసింహ రాజు యాదవ్ (86) శుక్రవారం కన్నుమూశారు. కృష్ణాజిల్లా, గూడూరు గ్రామానికి చెందిన నరసింహరాజు గూడూరు రాజుగా పేరు పొందారు. వయోభారంతో బాధపడుతూ ఆయన తుది శ్వాస విడిచారు. సాంప్రదాయ సాగు పద్ధతులలో తక్కువ విస్తీర్ణంతో అధిక దిగుబడులు సాధించినందుకు గాను నరసింహరాజుకు 2009లో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రదానం చేసింది. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. వేమూరి నాగార్జున, నాలి మాధవ, పల్లపాటి వెంకట్ రావు, చింతయ్య, వాలిశెట్టి మల్లి, సమ్మెట రాధాకృష్ణ, గొరిపర్తి కొండ, దేవనబోయిన శ్రీనివాస్, గొరిపర్తి శ్రీను, గొరిపర్తి రమణ, గొరిపర్తి రామకృష్ణ, గొరిపర్తి రాజు వెంకటేశ్వర యాదవ్ లు నివాళులు అర్పించారు.

ఫిబ్రవరి 1 నుండి రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ గోడపత్రికను అవిష్కరించిన చదలవాడ నాగరాణి

GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF TECHNICAL EDUCATION
25th INTER POLYTECHNIC SPORTS & GAMES MEET (IPSGM)
STATE MEET
FEBRUARY 1st TO 3rd 2023
AT GOVT.POLYTECHNIC, VIJAYAWADA
Commissioner, Department of Technical Education
Mangalagiri, Andhra Pradesh

(వి న్యూస్ విజయవాడ): విద్యార్ధులలోని క్రీడాస్ఫూర్తిని పెంపెందించే క్రమంలో మూడు రోజుల పాటు ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నామని సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి తెలిపారు. స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ కు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించి, వివరాలను ప్రకటించారు. ఫిబ్రవరి 1 నుండి 3వ తేదీ వరకు విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆటల పోటీలను నిర్వహించనున్నామన్నారు. గత 24 సంవత్సరాలుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఇది 25వ మీట్ కానుందని తెలిపారు. ఇప్పటికే పూర్వపు జిల్లాల స్థాయిలో ప్రాంతీయ స్పోర్ట్స్ మీట్ లు పూర్తికాగా, అక్కడ ప్రధమ , ద్వితీయ స్థానాలు దక్కించుకున్న వారు రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని నాగరాణి తెలిపారు. తొలిరోజు కార్యక్రమానికి రాష్ట్ర ఆర్ధిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, హోం శాఖ మంత్రి తానేటి వనిత హాజరుకానున్నారన్నారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సంయిక్త సంచాలకులు పద్మారావు, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు జెఎస్ ఎన్ మూర్తి, సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి విజయ భాస్కర్, శిక్షణ, ఉపాధి అధికారి డాక్టర్ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారత్ బచావో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి!

- మన్నవ హరిప్రసాద్, సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు విజ్ఞప్తి!

(వి న్యూస్ విజయవాడ): ఈనెల 29వ తేదీన విజయవాడ కామ్రేడ్ దాసరి నాగభూషణ్ రావు భవన్, సిపిఐ కార్యాలయంలో జరిగే భారత్ బచావో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సదస్సు 29వ తేదీ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగుతుందని ఆయన తెలియజేశారు. ఈ సభలో ప్రముఖ రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, అబ్దుల్లా నూర్ బాషా, సిపిఐ,, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్ స్టార్, యంసిపిఐ(యు), న్యూ డెమోక్రసీ, కే ఎన్ పి ఎస్, తదితర ప్రజా సంఘాలు పార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని ఆయన తెలియజేశారు. రాష్ట్రం నలుమూల నుండి ఈ సదస్సుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరవుతారని ఆయన తెలియజేశారు. శుక్రవారం గుంటూరులో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ- 18 కోట్ల మందికి పైగా సభ్యత్వం కలిగిన భారతీయ జనతా పార్టీ హిందూ ఫాసిస్టు సంస్థ ఆర్ఎస్ఎస్ యొక్క రాజకీయ అంగం. నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ఆర్ఎస్ఎస్ యొక్క ఎజెండా హిందూ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని, అందుకనుగుణంగా అనేక పాలనాపరమైనటువంటి నిర్ణయాలు, తీసుకున్నదని, తీసుకుంటున్నది ఆయన అన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున ఆర్ఎస్ఎస్ అధినేత భారత రాజ్యాంగాన్ని తిరస్కరిస్తూ, మనుధర్మ శాస్త్రమే భారత రాజ్యాంగం గా ఉండాలని ఆయన ప్రకటించారు. మూడు రంగుల జెండాను 50 సంవత్సరాల పాటు వారు ఎగురవేయలేదు. జాతిపిత మహాత్మా గాంధీని పొట్టన పెట్టుకున్నారు. దేశంలో అనేక మత కలహాలు సృష్టించారు. అమానుషమైన వర్ణాశ్రమ చాతుర్వర్ణ వ్యవస్థను,దాని ధర్మాన్ని, కుల వ్యవస్థను సమర్ధిస్తూ రాయబడ్డ మన ధర్మాన్ని అమలు చేయాలని, అందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చాలని ఆర్ఎస్ఎస్ యొక్క ఎజెండా హిందూ. మనుధర్మమే రాజ్యాంగం గా ఉండాలని భారతీయ జనతా పార్టీ అందుకు పూనుకున్నది. భారత రాజ్యాంగ ప్రవేశికలో చెప్పిన సార్వభౌమ ,గణతంత్ర ,ప్రజాతంత్ర, లౌకిక సామ్యవాద, లక్ష్యానికి తిలోదకాలిచ్చిందని ఆయన అన్నారు. అర్బన్ నక్సలైట్ల పేరుతో అనేకమంది అభివృద్ధి కాముకులను జైల్లలో పెట్టింది. నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, కాశ్మీరు కు స్వయం ప్రతిపత్తినిచ్చిన 370,35 ఆర్టికల్స్ రద్దు చేస్తూ, ఘోరమైన తప్పు చేశారు. మూడు వ్యవసాయ చట్టాలను చేసి, సంవత్సరం పైగా దేశ రైతాంగం ఢిల్లీ వీధుల్లోకి వచ్చేటట్లు చేశారు. నాలుగు లేబర్ కోడులు చేసి, కార్మికుల ప్రాథమిక హక్కులను, పని హక్కును ఉద్యోగ భద్రతను, ఆయన అన్నారు. దేశ సంపదను అంబానీ, ఆదాని లాంటి పెట్టుబడిదారులకు అప్పచెబుతూ, ఆశ్రితపక్షపాత పెట్టుబడిదారీ విధానానికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. సి ఏఏ, ఎన్ ఆర్ సి చట్టాలు చేయటం ద్వారా ఇస్లాం ఫోబియోని రెచ్చగొట్టి , ముస్లింల పైన తీవ్ర వివక్ష చూపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హిజాబు పేరుతో ముస్లిం మహిళల పైన తీవ్రమైనటువంటి దాడులకు పూనుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో హిందూ కార్పోరేట్ కాషాయ పాసిజానికి వ్యతిరేకంగా బలమైనటువంటి వామపక్ష, విప్లవ కమ్యూనిస్టు,లౌకిక, దళిత, బహుజన, మైనారిటీలతో కూడుకున్న మహోన్నతమైన ఉద్యమం రూపొందించాల్సిన అవసరం ఉన్నదని ఆ లక్ష్యం కొరకు భారత్ బచావో తన ప్రయాణం సాగిస్తుందని ఆ పనిలో దేశవ్యాప్తంగా సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ భారత బచావో కార్యక్రమానికి తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, అన్ని రాష్ట్రాల్లో తమ పార్టీ పాల్గొంటుందని ఆయన వివరించారు.

బాధితులకు 5 లక్షల ఆర్ధిక సహాయం ప్రకటించాలి :జనసేన పార్టీ డిమాండ్

(వి న్యూస్ జగ్గయ్యపేట): జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామం లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణం లో ఉన్నటువంటి బొమ్మల దుకాణం లో మరియు పూజ సామాగ్రి దుకాణం లో అర్ధరాత్రి మంటలు చెలరేగి దుకాణం లో ఉన్నటువంటి మూడు లక్షల రూపాయల సామాగ్రి కాలిపోవడం జరిగింది జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాధితులను కలిసి వారి కుటుంబాలను పరామర్శించి దేవాలయం కార్యనిర్వాహణ అధికారిని కలిసి ఒక్కొక్క దుకాణదారుడికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని అధికారులను జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి
9848667347

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి :
96407 54054-91828 17435

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర:
9848667347

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్
మస్కిటోడోర్స్&విండోస్...
అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి:
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

ఆర్గానిక్ తేనె
సెల్:7981850205
ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి:
7981850205

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును.
కావల్సిన వారు సంప్రదించండి:
సెల్: 7032931205
సంప్రదించు వేళలు:
ఉదయం11 - 2పిఎం

అద్దెకు ఇవ్వబడును
జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్టు సౌకర్యం కలదు.
సంప్రదించండి:
7997883575
9347576464
9515237110

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే
బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

వంట మనిషి కావలెను
మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను.
(నాన్‌వెజ్)
సంప్రదించండి:
(ఉదయం10 నుంచి2గంటల)
సెల్:7032931205

స్థలం అమ్మబడును.
డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి:
7997883575
9347576464

యువగళం పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే రావి

- కుప్పంలో నారా లోకేష్ తో కలిసి అడుగులు
- గుడివాడ నుండి తరలివెళ్ళిన టీడీపీ శ్రేణులు
- పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్న రావి

(వి న్యూస్ కుప్పం) : యువగళం పాదయాత్రలో కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కుప్పంలో శుక్రవారం ప్రారంభమైన ఈ పాదయాత్రలో నారా లోకేష్ తో కలిసి రావి అడుగులు వేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ వేసే మొదటి అడుగులో భాగస్వాములయ్యేందుకు గుడివాడ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే రావి నాయకత్వంలో టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్ళాయి. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తొలిరోజు పాదయాత్ర ఎంతో ఉత్సాహంగా ప్రారంభమైందన్నారు. ముఖ్యంగా యువత ఈ పాదయాత్రకు సంఘీభావంగా పెద్దఎత్తున తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పాదయాత్ర తనకెంతో స్ఫూర్తిని కల్గించిందన్నారు. ఇదే స్ఫూర్తితో గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలను తెలుసుకునే దిశగా నారా లోకేష్ యువగళం పాదయాత్రను నిర్వహిస్తున్నారని చెప్పారు. కుప్పంలో అన్నివర్గాల ప్రజలు, వ్యాపారులు, యువత ఈ పాదయాత్రకు బ్రహ్మరథం పట్టారన్నారు. సమస్యలను తెలుసుకుంటూ నారా లోకేష్ ముందుకు సాగుతున్నారన్నారు. 400 రోజుల పాటు దాదాపు 4వేల కిలోమీటర్ల మేర జరిగే యువగళం పాదయాత్ర కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమవుతుందని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ ఆశయాలను సాధించడమే నారా లోకేష్ లక్ష్యమని చెప్పారు. చంద్రబాబు విజన్ ను నారా లోకేష్ ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు వివరించనున్నారని తెలిపారు. పాదయాత్రలో వచ్చిన ప్రజల సమస్యలను వైసీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని నారా లోకేష్ స్పష్టం చేశారని తెలిపారు. గత నాలుగేళ్ళుగా అన్నివర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తూ వస్తోందన్నారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలకు ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని, యువగళం పాదయాత్రకు అంతకు మించిన ఆదరణ రానుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు నారా లోకేష్ పాదయాత్ర ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రను విమర్శించే అర్హత వైసీపీ నేతలకు ఎక్కడదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతోనే నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే రావి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముళ్ళపూడి రమేష్ చౌదరి, గోకవరపు సునీల్, గోవాడ శివ, సయ్యద్ జబీన్, పంద్రాజు సాంబశివరావు, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన మనస్సుతో విద్యపై దృష్టి కేంద్రీకరించి లక్ష్యాలను సాధించాలి:

రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ బిశ్వభూషణ్ హరిచందన్

(వి న్యూస్ విజయవాడ): విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.

న్యూఢిల్లీ లోని తల్కతోరా స్టేడియంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో భారత ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుక్రవారం నిర్వహించిన “పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలోని మేరీ స్టెల్లా కళాశాల సమావేశ మందిరం నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తూ విద్యార్థులు మానసిక ప్రశాంతతో విద్యపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు. అత్యంత కష్టమైన సబ్జెక్టులను తీసుకున్నప్పుడు విద్యార్థులలో ఏకాగ్రత అవసరమన్నారు. ఒక పరీక్ష జీవితానికి ముగింపు కాదని ఫలితాల గురించి అతిగా ఆలోచించడం ఒక అంశంగా మారకూడదన్నారు. పరీక్షా విధానం విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడేదిగా ఉంటుందన్నారు. విద్యార్థులు యోగా, ధ్యానం, చేయడం ద్వారా మనస్సును నియంత్రించుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చునని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. తొలుత న్యూ డిల్లీలోని తల్కతోరా స్టేడియంలో “పరీక్షా పే చర్చా” కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ పరీక్షా పే చర్చా వేదిక యువత మనస్సులో అంతర్దృష్టిని వెలికితీస్తుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల ఫలితాలపై ముందుగానే అంచనాలు వేసుకుని కొన్ని సమయాలలో నిరుత్సాహపడుతున్నారని, ఇది అందోళన కరమన్నారు. పెరుగుతున్న ప్రమాణాలకు అనుగుణంగా అంచనాలు వేసుకోవాలన్నారు. పిల్లలపై అంచనాల బారం మోపవద్దని, విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ఎప్పటికప్పుడు విశ్లేషించుకుని మెరుగైన ఫలితాలను సాధించేందుకు ప్రోత్సహించాలన్నారు. కీడ్రలలో పాల్గొనడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకుని లక్ష్యాలపై దృష్టి సారించాలన్నారు. విమర్శ అనేది ఒక ప్రక్షాళన యజ్ఞమని అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్యానికి మూల స్థితిగా విమర్శకే ఉందని విశ్వసిస్తానన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నిర్మాణాత్మక విమర్శలకు బదులు అడ్డగించడం అలవాటు చేసుకుంటున్నారని ఇటువంటి వాటికి స్వస్తి పలికి పిల్లల జీవితాలను నిర్బంధ మార్గంలోకి మలచకూడదని ప్రధానమంత్రిని పలువురు విద్యార్థులు అడిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ పటమట కోనేరు బసవయ్య చౌదరి బాలుర ఉన్నత పాఠశాల, జిడిఇటి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, మేరీ స్టెల్లా కళాశాల, పటమటలంక కెఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎగ్జామినేషన్ వారియర్ పుస్తకాలను అందజేసి కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, స్కూల్ ఎడ్యుకేషన్ పిన్సిపల్ సెక్రటరి ప్రవీణ్ ప్రకాష్, కమీషనర్ ఎస్ సురేష్ కుమార్, ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ యంవి శేషగిరిబాబు, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ఎ. శ్రీనివాసరావు, రీజనల్ డైరెక్టర్లు ఐ. శారద, యు.వి సుబ్బారావు, డి. మధుసూదనరావు, ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి. దేవానందరెడ్డి, డిప్యూటి డైరెక్టర్ తాతారావు, డిఇవో సివి రేణుక, ఆర్ఎవో పి రవికుమార్, డిప్యూటి డిఇవో రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకాయుక్త ఆదేశాలతో అనధికార లేఔట్ ని తొలగించిన ఏపీ సిఆర్డిఏ

(వి న్యూస్ విజయవాడ): కృష్ణాజిల్లా పమిడి ముక్కల మండలం గురజాడ గ్రామంలోని సర్వే నెంబర్లు 150/1 , 150 /2 ,150/3, 150/4 ,150/5 ,150/6 ల లోని య 5-58 సెంట్లు ఏ.పీ. సి. ఆర్ .డి .ఏ జోనల్ డిప్యూటీ డైరెక్టర్ కే .దివ్యలత ఆధ్వర్యంలో అధికారులు తొలగించారు.గురజాడ గ్రామంలోని పై సర్వే నెంబర్ లోని అనధికార లేఔట్ పై 2021 నవంబర్ 11వ తేదీన రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి లక్ష్మణ రెడ్డి కిగురజాడ మాజీ సర్పంచ్ జంపాన శ్రీనివాస్ గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త విజయవాడ ఏ.పీ. సి ఆర్. డి .ఏ కమిషనర్ ను నివేదిక కోరడం జరిగింది. ఏపీ సి ఆర్ డి ఏ అధికారులు విచారణ నివేదికను లోకాయుక్త సమర్పించకపోవడంతో ఏ.పీ .సి. ఆర్. డి. ఏ కమిషనర్ వివేక్ యాదవ్ కు లోకాయుక్త సమన్లు జారీ చేయడం జరిగింది .ఏ.పీ. సి .ఆర్. డి .ఏ జోనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు గురజాడ గ్రామంలో అనధికార లేఔట్ లోని రహదారులను తొలగించడం జరిగింది.ఈ మేరకు ఏ.పీ. సి .ఆర్. డి. ఏ కమిషనర్ వివేక్ యాదవ్ జోనల్ డిప్యూటీ డైరెక్టర్ కె. దివ్య లత లోకయుక్తకు నివేదికలు సమర్పించడం జరిగింది. అనధికార లేఔట్ యజమానికి ఏ.పీ. సి. ఆర్ .డి .ఏ సెక్షన్లు 108, 114, 115, 116 ప్రకారం నోటీస్ జారీ చేయడం జరిగింది అని గురజాడ మాజీ సర్పంచ్ గౌడ్ ప్రకటనలో తెలియజేశారు.



Hon'ble Lokayukta of Andhra Pradesh
Justice P. Lakshmana Reddy Garu

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

(వి న్యూస్ నెల్లూరు): పేరుకు పెద్దలైనా వారి కోరికలు మాత్రం చాలా చిన్నవిగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు, సంగీత నాట్య గురువు లయన్ డాక్టర్ ఎస్.పి.భారతి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు బాలాజీ నగర్ లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధ వయస్సులో తమ పిల్లలు తమ దగ్గరే ఉండాలని ఆశ పడతారు. పిల్లల పలకరింపు కోసం వృద్ధ తల్లిదండ్రులు పరితపించి పోతుంటారు తెలిపారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులకు నిజమైన ఆస్తి వాళ్ళ పిల్లలే. అటువంటి పిల్లలే పెరిగి పెద్దవారై అదే తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేయడం ఎంతో బాధాకరం. ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి వృద్ధ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలని కోరారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు, తమ్మినేని పాండు, సుదర్శన్ రావు, నంద కృష్ణా చారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సుస్థిరతే లక్ష్యంగా ముందుకెళుతున్న దినపత్రిక “ వి న్యూస్”

- దానం మేరీ నవరత్న కుమారి

(వి న్యూస్ కైకలూరు) : స్థానిక గ్రామ సచివాలయం - 1 నందు, శుక్రవారం సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి చేతుల మీదుగా, “వి న్యూస్ 2023 క్యాలెండర్” “ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్తా ప్రపంచంలో తనదైన ముద్ర వేసుకున్న పత్రిక” వి న్యూస్” అని కొనియాడడం జరిగింది. మరియు సామాజిక సమతుల్యతకు వార్తా పత్రికల పాత్ర అతి ముఖ్యమైనదని , వాటిలో” వి న్యూస్” దినపత్రిక తనదైన శైలిలో సృజనాత్మకతతో, సామాజిక సుస్థిరతే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు. రానున్న రోజుల్లో సామాజిక రుగ్మతలను కూకటి వేళ్లతో పెకిలించేలా మరింత పదునైన వార్తా కథనాలతో, వి న్యూస్ దినపత్రిక ముందుకెళ్లాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణలో , పంచాయతీ కార్యదర్శి వి. రవిశంకర్ (ఈ ఓ పి ఆర్ డి) , గ్రామ పెద్దలు దానం ప్రసాద్, చెక్కా మురళి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ప్రసాద్, శ్యామలరావు, వాలంటీర్లు మరియు స్థానిక' వి న్యూస్” దినపత్రిక ప్రతినిధి ఎన్. వి. ఆర్ పేర్రాజు(కైకలూరు నియోజకవర్గ ఏపీ ఎం పి ఏ అధ్యక్షులు) , తదితరులు పాల్గొన్నారు.

తరకటూరు లో కంటి వైద్య శిబిరం

(వి న్యూస్ తరకటూరు): కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం గూడూరు మండలం తరకటూరు గ్రామం లో జక్కు ధర్మారాయుడు ఎంపీటీసీ ఆధ్వర్యంలో శ్రీ నయన కంటి ఆసుపత్రి విజయవాడ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తరకటూరు ప్రైమరీ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా జరిగినది. ఈ శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగినది. అలాగే అవసరమైన వారికీ ఉచితముగా మందులు అందజేశారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
బచ్చుపేట, మచిలీపట్నం.

రథసప్తమి ది.28-1-2023

ది.28-1.2023 రథసప్తమి సందర్భంగా శనివారం ఉదయం గం॥5.30ని॥ల నుండి రాత్రి గం॥11వరకు సప్త (7) వాహనములపై శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి “వాహనసేవలు” జరుగును. మధ్యాహ్నం గం॥ 2-00ల నుండి 3.00ల వరకు చక్రస్నానం” జరుగును.

తిరుమల తిరుపతిలో జరుగు విధముగా మొట్టమొదటి సారిగా మచిలీపట్నంలో స్వామి వారు సూర్య ప్రభ వాహనం, శేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనం, సర్వభూపాల వాహనం, అశ్వ వాహనం, చంద్రప్రభ వాహన సేవలు జరుగును. నగర ప్రజల్లు ఆయా వాహన సేవలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలగలరని ప్రార్థన.

చైర్మన్ & ధర్మకర్తలి మండలి
భక్తులెల్లరూ విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములుస్వీకరించగలరు.
కార్యనిర్వాహణాధికారి

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset
Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279